# Compliments..... About School....

'మూడు కొప్పులు ఒకచోట కలవ్వు' అంటారు ! కాని ఇరవైమంది స్త్రీలు కలిసి ఈ స్కూలుని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తూ - ఆ సామెత 'అసత్యం' అని నిరూపించారు.

- డాక్టర్ సి. ఆనందారామం (ప్రముఖ రచయిత్రి)
రీడర్, సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్.*(10-2-1986)*

★ అందుకే మేమంత
జడలే వేసుకుంటున్నాం

- ఎడిటర్, ఫోకస్

"In the very recent past I had the privilege of being a Chief Guest at 'Vijay Public School', ARMOOR. This occasion provided me to have glimpses of good progress the institution has been making in its onward march with its well disciplined staff and the students. The performances by the inmates of the school on its Anniversary celebrations are stupendous and are a mirror to the efforts the principal and her staff have been making to take the institution to further heights".

**A.B.K. PRASAD.**
Editor, 'Andhra Bhoomi' Daily.
(20-2-1987)

సాధారణంగా - ప్రతీస్కూల్లో - కల్చరల్ ప్రోగ్రామ్స్ అన్నీ స్కూల్డే పేరనో - యాన్వల్డే పేరనో జరుగుతాయి ! కానీ స్కూల్డేని 'టాలెంట్ షో'గా పేర్కొని - తన ప్రత్యేకత చాటుకుంది స్కూల్ యాజమాన్యం. అభినందనలు !

- సుమతీ కౌశల్ (ప్రఖ్యాత నర్తకి) *(10-2-1986)*

ఏదో ఆడవాళ్ళు ! ఏంజేస్తార్లే అని అనుకున్నా ! కానీ.... ఎంచక్కా టైమ్‌సెన్స్ పాటిస్తూ మీ పిల్లల కల్చరల్ ప్రోగ్రాం ఎంతో సిస్టమేటిగ్గా నిర్వహించారు !

- మల్లిక్, ప్రముఖ కార్టూనిస్టు, రచయిత *(10-2-1989)*

★ ఏదో ఆడవాళ్ళా ? ఎంత ధైర్యం ? -
జాగ్రత్త ! మీ 'చిట్టి' వింటుంది !
- ఎడిటర్, ఫోకస్

అబ్బ ! ఈ స్కూలు అదీ - ఎంత హోమ్లీగా వుందో ! రిటైర్ అయ్యాక - ఈ స్కూల్లో ఈ ప్రశాంతమైన వాతావరణంలో.... మీతో పాటు పని చేయాలనుంది నాకు !

**–శారదా శ్రీనివాసన్**, రేడియో ఆర్టిస్ట్,
*(15-2-1987)*

★ భలే భలే ! పాఠాలు చదివీ
చదివీ అలసిపోయే మా చిన్నారులు...
కమ్మని కంఠంతో మీరు చెప్పే పాఠాలు
వింటూ ఎంజాయ్ చేస్తారు !
- ఎడిటర్, ఫోకస్

మీది లేడీస్ మేనేజ్‌మెంట్ - ఆడవాళ్ళు ఇంటిని ఎంత జాగ్రత్తగా, అపురూపంగా చూసుకుంటారో - అంతే శ్రద్ధగా - ఆప్యాయంగా - అత్యంత జాగ్రత్తగా మీరు దగ్గరుండి మీ స్కూల్ పిల్లల్ని చూసుకుంటారు కాబట్టి - మీ స్కూల్ అంటే అందరికీ అంత అభిమానం !

**- డా॥ వి. శోభ** *(9-11-1992)*
*(Reader, Kakatiya University)*

మా చిన్నతనంలో... సరియైన స్కూళ్ళు లేక - ఎంతో దూరం వెళ్ళి... ఎన్నెన్నో అవస్థలు పడి చదువుకోవాల్సివచ్చేది ! పిల్లలూ... మీరెంత అదృష్టవంతులు ! మీ స్కూలు చూస్తూంటే - మళ్ళీ నేనో పాపాయినై మీ స్కూల్లో మీతోపాటు చదవాలనిపిస్తోంది !

- శ్రీమతి తురగా జానకీరాణి, ప్రముఖ రచయిత్రి,
రేడియో అక్కయ్య,
*(15-2-1987)*

లేడీస్ మేనేజ్‌మెంట్ - అందులోనూ స్కూల్డే - ప్రతీదీ ఎంత డిలే చేస్తారో అనుకున్నాను.... కానీ ఇన్విటేషన్‌లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం - ఒక్కనిమిషం వేస్ట్ కాకుండా - సిస్టమేటిగ్గా జరిగింది మీ టాలెంట్‌షో ! హ్యాట్సాఫ్ !

**- గడ్డం గంగారెడ్డి**,*M.P.* *(26-11-1998)*

★ ఇన్‌టైంలో వచ్చినందుకు మీకూ
థ్యాంక్స్ మరి!
- ఎడిటర్, ఫోకస్

★ అమ్మో - మీరు మళ్ళీ పాపాయి
అయివస్తే - మా పిల్లలకి వచ్చే
ప్రైజులన్నీ మీరే కొట్టేస్తారు
బాబోయ్ !
- ఎడిటర్, ఫోకస్

సన్మానాలు నాకు యిష్టం ఉండవు ! అయినా అవి మాకు జరుగుతూనే ఉంటాయి ! 'సన్మానం చేయం' అని చెప్పి నన్ను పట్టుకొచ్చి ఇక్కడ సన్మానం చేశారు!... ఇది నాకు సరస్వతీదేవి ఒడిలో జరిగిన సన్మానంలా భావిస్తున్నాను.

**- పద్మశ్రీ డా॥యస్.పి బాలసుబ్రహ్మణ్యం** *(18-11-2005)*